ప్రజాశక్తి

ఆదివారం 1 జనవరి 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



3కె వాక్‌లో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు

సిపిఎస్‌ను రద్దు చేయాల్సిందే..

- యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు
- ఒపిఎస్ అమలు చేయాలని 3కె వాక్

ప్రజాశక్తి-పొదిలి

ఉద్యోగ, ఉపాధ్యాయులకు సామాజిక భద్రత లేకుండా చేసే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాల్సిందేనని.. ఒపిఎస్ అమలుచేసే దాకా తగ్గేదేలే అని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం పొదిలి పట్టణంలో ఉద్యోగ, ఉపాధ్యాయులతో కలిసి సిపిఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్ అమలు చేయాలనే నినాదంతో త్రీకె వాక్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2013లో సిపిఎస్ విధానానికి మూలకారణమైన పిఎఫ్ఆర్‌డిఎ చట్టాన్ని పార్లమెంట్లో చేసే సందర్భంలో కాంగ్రెస్, బిజెపి, తెలుగుదేశం, వైసిపిలు (వామపక్ష పార్టీలు తప్ప) కూడబలుక్కొని సిపిఎస్ విధానాన్ని తెచ్చాయని విమర్శించారు. రాజకీయంగా భిన్న దక్పథాలు అని చెప్పే పార్టీలు, ఉద్యోగ, ఉపాధ్యాయ హక్కులను కాలరాయటంలో ఏకాభిప్రాయంతోనే ఉన్నాయని అర్థమవుతోందన్నారు. అధికారంలోకి రాబోయే ముందు నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వారంలో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన వాగ్దానాన్ని మూడు సంవత్సరాలు గడిచినా నెరవేర్చలేదన్నారు. సిపిఎస్ అయినా, జిపిఎస్ అయినా కార్పొరేట్లకు మాత్రమే లాభాన్ని చేకూరుస్తాయని, ఉద్యోగ, ఉపాధ్యాయులతో పాటు ప్రభుత్వానికి కూడా ఈ విధానాలు నష్టమని యుటిఎఫ్ చెప్తున్నా

▶ 2లో

మేము బాధలో ఉంటే..

నీతిమాలిన విమర్శలు చేస్తున్నారు..

- నా రాజకీయ జీవితంలో చూడనంతమంది జనం ఇప్పుడు సభలకు వస్తున్నారు..
- 8 మంది కుటుంబసభ్యులను కోల్పోవటం బాధాకరం
- ఈదుమూడి రాజేశ్వరి కుటుంబసభ్యులకు టిడిపి అధినేత చంద్రబాబు పరామర్శ



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, కొండపి

కందుకూరు ఘటనలో ఎనిమిది మంది కుటుంబ సభ్యులను కోల్పోవడం బాధాకరమని, తాము బాధలో ఉంటే నీతిమాలిన విమర్శలు చేస్తున్నారని,. వీళ్లు మనుషులేనా.? అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. కందుకూరు ఘటనలో మృతిచెందిన ఈదుమూడి రాజేశ్వరి కుటుంబ సభ్యుల్ని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు శనివారం పరామర్శించారు. కుటుంబసభ్యులకు పార్టీ తరపున రూ.15 లక్షల ఆర్థికసాయం చేశారు. ప్రకాశం జిల్లా, కొండపి మండలం, పెట్లూరులో మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రమాద ఘటనలో మతిచెందిన ఏడుగురికి ఇప్పటికే స్వయంగా చంద్రబాబు వాళ్ల ఇళ్లకు వెళ్లి సాయం అందించారు. శనివారం పెట్లూరులో మతురాలు రాజేశ్వరి ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం అక్కడికి వచ్చిన గ్రామస్తులను ఉద్దేశించి చంద్రబాబునాయుడు ప్రసంగిస్తూ కందుకూరు ఘటన బాధాకరమని, రాజకీయ నేతలు పర్యటనలకు వెళ్ళినప్పుడు పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. పరదాలు కట్టుకుని వెళ్ళే సిఎం వద్దకు మాత్రం పోలీసులు వెళుతున్నారని, నందిగామలో తన సభలో రాయి విసిరితే పోలీసులు సీరియస్‌గా తీసుకోలేదన్నారు. కర్నూలులో ఇలాగే వైసిపి మూకలు వస్తే పోలీసులు పట్టించుకోలేదని, ఇది మంచి విధానం కాదన్నారు. తన రాజకీయ జీవితంలో చూడనంత జనం ఇప్పుడు తన సభలకు వస్తున్నారని,

▶ 2లో

కార్మికుల శ్రమను

దోచుకుంటున్నారు..

- కార్మిక హక్కులు హరిస్తున్న ప్రభుత్వాలు
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్‌కుమార్
- రేపల్లెకి చేరిన రాష్ట్ర మహాసభల ప్రచారజాతా



రేపల్లెలో జాతాకు స్వాగతం పలుకుతున్న నాయకులు

ప్రజాశక్తి-రేపల్లె

దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు కార్మిక హక్కులు హరిస్తూ.. కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చాయని, తద్వారా కార్మికుల శ్రమని దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. భీమవరంలో జనవరి 2, 3, 4 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం రాష్ట్రవ్యాప్త కార్మిక ప్రచారజాతా రేపల్లెకు చేరింది. ముందుగా బేతపూడి సెంటర్లో రాష్ట్ర నాయకులకు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంలో రేపల్లెలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో సభ ఏర్పాటుచేశారు. సభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయకుమార్, రాష్ట్ర నాయకులు డి. రమాదేవి మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని, అంబానీ, అదానీకి రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనాలు అమలు జరగటం లేదన్నారు. పని భద్రత లేదని, పక్క రాష్ట్రంలో ఉన్న కనీస వేతనాలు కూడా ఇక్కడ అమలు చేయడం లేదన్నారు. కార్మిక సమస్యలు పరిష్కారం చేయకుండా పాలకులు మాటలు చెబుతూ కాలం గడుపుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి లేదని, రాజధాని లేదని, హోదా లేదని, ధరలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ సమస్యలపై సిఐటియు 16వ మహాసభలో రాష్ట్రంలో మొత్తం కార్మికుల సమస్యల మీద చర్చిస్తామన్నారు. కార్మికుల సమస్యలు పట్టని ప్రభుత్వాలు ఎక్కువ కాలం నిలబడవన్నారు. ప్రచారజాతాలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్, ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.ఝాన్సీ, జె.ధర్మరాజు, డి.శ్రీనివాసరావు, డి.బుజ్జి, ఎం.శరత్‌బాబు, రాము పాల్గొన్నారు.



త్రిపురాంతకంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు

త్రిపురాంతకం: సిఐటియు 16వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కార్మిక చైతన్య యాత్ర ప్రచార జాత త్రిపురాంతకం మండల కేంద్రానికి శనివారం వచ్చింది.. స్థానిక పాత పోలీసు స్టేషన్ సెంటర్ నుండి ఆర్టీసీ బస్టాండ్

▶ 2లో



శాస్త్రీయ దృక్పథంతోనే సమాజ ప్రగతి

జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ రంగారావు

▲ 8లో

నిర్వాసితుల హక్కుల కోసం ఐక్య పోరాటాలు

రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం

మార్కాపురం : పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వాసితుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో వెలుగొండ పూర్తి చేస్తామని చెప్పిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్లు కావస్తున్నా అతీగతీ లేదు. వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో నిర్వాసితులకు ప్యాకేజి ఎప్పుడిస్తారో తెలియదు. వచ్చే బడ్జెట్‌లో రూ. 2 వేల కోట్లు కేటాయించాలి. అందు కోసం 2023 ఫిబ్రవరి నుంచి పార్టీలకు అతీతంగా ఐక్య పోరాటాలు చేపట్టాలని స్థానిక ఎన్‌జిఒ హోంలో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాల్సిన సమయం దగ్గర పడిందన్నారు. పోరాడితే తప్ప పని జరగదన్నారు. వచ్చే ఫిబ్రవరి నుంచి నిరంతర పోరాటాలు చేయాలని, అందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో నిర్వాసిత పోరాట సంఘం కన్వీనర్ గాలి వెంకటరామిరెడ్డి,. సిపిఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య, సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, సిపిఐ ఏరియా కార్యదర్శి అందె నాసరయ్య, జనసేన నాయకుడు తిరుమలశెట్టి వీరయ్య, సయ్యద్ సాధిక్, నిర్వాసితుల సంఘం నుంచి సాగర్, ఆవుల నాగిరెడ్డి, భీమవరపు సహదేవుడు, ఎన్.శ్రీనివాసరెడ్డి, ఇండ్లా రామకృష్ణారెడ్డి, బుర్రి చిన్న వెంకటేశ్వర్లుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్నఉ మాజీ ఎమ్మెల్యే కందుల

నీతిమాలిన విమర్శలు చేస్తున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

కందుకూరు ఘటన సమయంలో తాను అప్రమత్తం చేశానని, పోలీసులు ఎక్కడా కనిపించలేదని, వెంటనే బాధితులను చూసేందుకు ఆసుపత్రికి వెళ్లానన్నారు. పార్టీ మరియు నేతల ద్వారా కలిపి రూ.25 లక్షల ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డి.బాలవీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, కనిగిరి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరు ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి, కందుకూరు ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి రాజేష్, చీరాల ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య, టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: నారా చంద్రబాబునాయుడికి మండలంలోని వావిలేటిపాడు అడ్డరోడ్డు వద్ద తెలుగుదేశం పార్టీ జరుగుమల్లి నాయకులు శనివారం ఘన స్వాగతం పలికారు. బాబుకి దారిపొడవునా పూల వర్షం కురిపిస్తూ గ్రామగ్రామాన ఘన స్వాగతం పలికారు. కందుకూరు బహిరంగ సభలో ప్రమాదవశాత్తూ మరణించిన, కొండపి మండలం పెట్లూరి గ్రామానికి చెందిన ఈదుమూడి రాజేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి.. నివాళులర్పించడానికి చంద్రబాబునాయుడు శనివారం వెళ్లారు. చంద్రబాబుకు స్వాగతం పలికిన వారిలో టిడిపి మండల కన్వీనరు పోకూరి రవీంద్రబాబు, మాజీ ఎంపిపి పోటు పద్మావతి, తెలుగు దేశం పార్టీ కొండపి నియోజక వర్గ కార్యనిర్వాహక కార్యదర్శి బత్తిన పూర్ణచంద్రరావు, జరుగుమల్లి మాజీ టిడిపి సర్పంచులు రాంబాబు, పాతూరి కోటేశ్వరరావు, వట్టిగుంట శివాజి, కొమ్మాలపాటి కృష్ణ, రావి నాగేశ్వరరావు, నలదల రామారావు, చదలవాడ బ్రహ్మేంద్రం, దామచర్ల శ్రీనివాసులు ఉన్నారు.



మహిళలకు అభివారం చేస్తున్న చంద్రబాబు నాయుడు

హ్యాండ్‌వాష్ సెంటర్ ప్రారంభం

చీమకుర్తి : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ వాష్ సెంటర్‌ను జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి శనివారం ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి వై. శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ చల్లాఅంకులు,వైస్ ఛైర్మన్లు వెంకటరెడ్డి, మాణిక్యం, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కె.శేఖరరెడ్డి, కోఆప్షన్ సభ్యులు యస్‌దాని, కౌన్సిలర్లు శేషాద్రి, బాబూరావు, భీమన వెంకటరావు, రాజేశ్వరి, కమిషనర్ ఫజులుల్లా ,మెప్మా పీడీ రవికుమార్, జయకుమార్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

పెద్దదోర్నాల : మండల పరిధిలోని హసనాబాద్ గ్రామంలో జాలర్ల సహకార సంఘానికి శనివారం ఎన్నికలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల అథారిటీ ఉత్తర్వుల మేరకు ఈ ఎన్నికలు నిర్వహించినట్లు ఎన్నికల అధికారి ఆంజనేయ బాబు తెలిపారు. చేతులెత్తి పద్ధతిలో నిర్వహించారు. ప్రెసిడెంట్‌గా చిత్తలూరి రామయ్య, సెక్రటరీగా జోగి వెంకటనారాయణ, వైస్ ప్రెసిడెంట్ నల్లబోతుల అంకయ్య, పాలకమండలి సభ్యులుగా చిత్తలూరి శాంతయ్య, ఈద వెంకటేశ్వర్లు, కోటపాటి ఎర్రయ్య, జోగి పెద్ద వీరయ్య, చిత్తలూరి రంగయ్య, శ్రీను ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జాల్లరుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వసతి గృహంలో తనిఖీ

కొత్తపట్నం : స్థానిక సమీకృత బాలికల హాస్టల్ మరియు సోషల్ వెల్ఫేర్ ఎస్‌సి బాలుర వసతి గహాన్ని నియోజక వర్గ ప్రత్యేక అధికారి అర్చన శనివారం తనిఖీ చేశారు. అనంరతం ఆమె విలేకరులతో మాట్లాడారు. వసతి గృహాల్లో చిన్న చిన్న లోపాలు మినహా అంత సంతప్తికరంగా ఉన్నట్లు తెలిపారు. మెనూ సక్రమంగా పాటించాలన్నారు. మరుగుదొడ్ల శుభ్రత పాటించాలని వార్డెన్‌కు సూచనలు చేశారు. వరండాలో బండలు ఎగుడు దిగుడుగా ఉండటాన్ని గుర్తించి సరిచేయించాలని తెలిపారు. రికార్డులను పరిశీలించారు

కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

వరకు కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి.నరసింహారావు మాట్లాడుతూ జనవరి రెండో తేదీన భీమవరం పట్టణంలో భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్నడూ లేని విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గంపై దాడి చేస్తున్నాయన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయడం లేదన్నారు. నిత్యావసర ధరలు పెరుగుతున్నాయని, ధరలు ఆకాశానికి వేతనాలు పాతాళానికి అన్న సామెతగా ఉందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈపీఎఫ్, ఈఎస్ఐ లాంటి ప్రభుత్వ సంస్థలన్నింటినీ నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వ విధానాలకు, వైసిపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమరశీలంగా పోరాటానికి సన్నద్ధం కానున్న మహాసభను జయప్రదం చేయాలని ఉద్యోగులను కోరారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.స్వరూపరాణి, రాష్ట్ర నాయకులు జి.ఓబులేష్, సిఐటియు కార్యదర్శి డికెఎం రఫీ, సిఐటియు మండల కార్యదర్శి గొట్టెముక్కల రాజరామయ్య, కెవిపిఎస్ నాయకులు ఆర్‌ఎం నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేయాల్సిందే..

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం పెడచెవిన పెడు తోందని విమర్శిం చారు. 30 సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేయించుకొని, ప్రభుత్వ పథకాలు అమల్లో సింహభాగంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులను రిటైర్మెంట్ తర్వాత తమకు ఏం సంబంధం లేదని మార్కెట్ వ్యవస్థకు వదిలేయటం అత్యంత దారుణమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మూడు లక్షలకు పైగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులు, వారిని నమ్ముకొని ఉన్న 50 లక్షల పైచిలుకు ప్రజానీకం ఆకాంక్షలు ఈ రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒపిఎస్ అమలు చేయడం తప్ప మరో విధానాన్ని అంగీకరించబోమని తెలిపారు. ప్రభుత్వం సిపిఎస్‌ని రద్దు చేయకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటాన్ని మరింత ఉధతం చేస్తామని, యుటిఎఫ్ ఒక ఐక్య పోరాటానికి సన్నద్ధం అవుతుందని హెచ్చరించారు.

ఆర్‌టిసి బస్సును ఢీకొన్న లారీ.. ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులకు త్రీవ గాయాలైన ఘటన మండలంలోని తిప్పాయపాలెం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం ఉదయం చోటుచేసుకుంది. మార్కాపురం గ్రామీణ పోలీసు తెలిపిన వివరాల ప్రకారం మార్కాపురం ఆర్టీసీ డిపోకు చెందిన ఎపి 29జెడ్ 1922 నెంబరు గల మార్కాపురం టూ కంభం సర్వీసుకు నడిపే ఆర్టీసీ బస్సు 35 మంది ప్రయాణికులను ఎక్కించుకొని మార్కాపురం పట్టణం నుండి కంభంకు బయలుదేరింది. ఈ క్రమంలో తిప్పాయపాలెం గ్రామ సమీపంలోని కూడలి వద్ద బస్సును ఆపి డ్రైవర్ ప్రయాణికులను ఎక్కించుకుంటున్నాడు. ఇంతలోనే వెనక నుంచి పెద్దారవీడు మండలం దేవరాజగట్టు గ్రామం నుంచి కంభానికి తవుడు లోడ్‌తో వెళుతున్న లారీవేగంతో వచ్చి ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికుల త్రీవంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 35 ప్రయాణికులు ఉన్నారు. ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.


ప్రమాదంలో దెబ్బతిన్న బస్సు, లారీ

ప్రమాదం గురించి సమాచారం అందుకున్న మార్కాపురం గ్రామీణ ఎస్‌ఐ ఆర్ సుమన్ సిబ్బందితో కలిసి హుటహుటిన ఘటన స్థలికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. జాతీయ రహదారి అంబులెన్స్‌లో క్షతగాత్రులను మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు మెరుగైన వైద్యం కోసం గుంటూరు వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సుమన్ తెలిపారు.


గాయపడినవారు


మృతిచెందిన యువకుడు వెంకటచంద్ర

వేడుకలు చేసుకుందామని వెళుతూ..

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-తర్లుపాడు

స్నేహితులతో కలిసి నూతన సంవత్సరానికి వెల్కమ్ చెప్పే క్రమంలో బైకుపై ముగ్గురు విద్యార్థులు సరదాగా వెళుతూ రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడ్డారు. వివరాల్లోకెళ్తే.. మార్కాపురానికి చెందిన కటికి వెంకటచంద్ర(16) రోడ్డు ప్రమాదంలో బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మార్కాపురం నుంచి కొండేపల్లె రోడ్డులో ప్రయాణిస్తుండగా తర్లుపాడు మండలం గోరుగుంతలపాడు గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొంది. వెంకట చంద్ర మృతి చెందగా మిగిలిన ఇద్దరికీ గాయాలు కావడంతో వైద్య సేవ నిమిత్తం మార్కాపురం వైద్యశాల తరలించారు. మరణించిన వెంకటచంద్ర మార్కాపురం భాష్యం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. మిగిలిన ఇద్దరి వివరాలు తెలియాల్సి ఉంది. సీతా నాగులారం వీఆర్వో శ్రీరాం రంగయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

శాంతి థియేటర్‌లో ఘర్షణ

ప్రజాశక్తి-చీరాల

ఓ యువకుడికి, సినీ హీరో పవన్‌కల్యాణ్ అభిమానులకు మధ్య ఘర్షణ చీరాలలోని శాంతి థియేటర్‌లో శనివారం జరిగింది. చీరాలలోని శాంతి థియేటర్‌లో పవన్‌కల్యాణ్ నటించిన 'ఖుషి' సినిమా ప్రత్యేక షోను ప్రదర్శించారు. ప్రదర్శన సమయంలో క్యాంటీన్‌లో పనిచేసే సుందర్ అనే యువకుడికి, పవన్ అభిమానులకు మధ్య స్వల్ప వివాదం నెలకొంది. అది కాస్తా ఘర్షణకు దారితీసింది. తనపై పవన్ ఫ్యాన్స్ దాడి చేశారని సుందర్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు.


భవన నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

అంబేద్కర్ భవన నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-రేపల్లె

దళితుల చిరకాల వాంఛ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం పనులు శనివారం ప్రారంభమయ్యాయి. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నాగార్జున సహకారంతో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు శనివారం స్థల పరిశీలన చేసి నిర్మాణ పనులకు కొలతలు కొలిచి యుద్ధ ప్రాతిపదికన భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టి సంబంధిత కాంట్రాక్టర్‌కు పనులను అప్పగించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, ఎస్సీ ఎస్టీ బీసీ సమాఖ్య అధ్యక్షులు దారం సాంబశివరావు, రేపల్లె ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వాగోలు బాబురావు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమాఖ్య ప్రధాన కార్యదర్శి రాచభక్తుని శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



2023 ఆకారంలో వచ్చిన మొక్కలు, చిన్నారులు

మొక్కలతో 'నూతనంగా..'

ప్రజాశక్తి-ఒంగోలు

స్థానిక లాయరుపేటలోని ఫ్రీడమ్‌బర్డ్స్ విద్యార్థులు మొక్కలతో నూతనంగా కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఆరు రోజుల క్రితం మొక్కలు నాటగా.. అవి శనివారం నాటికి '2023' ఆకారంలో మొలకెత్తాయి. పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించేందుకు విద్యార్థులకు మొక్కల పెంపకంపై శిక్షణ ఇస్తున్నట్లు డైరెక్టర్ పుష్పేశ్వరి తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


బైకులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

బైకు దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు, మార్టూరు, మేదరమెట్ల, నర్సరావుపేట, చిలకలూరిపేట, విజయవాడలో ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్న వ్యక్తిని ఇంకొల్లు పోలీసులు పట్టుకున్నారు. బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన కీర్తిపాటి శ్రీనివాసరావు ఆర్టీసీలో డ్రైవర్‌గా పనిచేస్తుండేవాడు. ప్రవర్తన సరిగా లేకపోవటంతో ఉద్యోగం నుంచి తొలగించారు. దుర్వ్యసనాలకు అలవాటు పడిన శ్రీనివాసరావు ద్విచక్రవాహనాలు దొంగతనం చేయటం ప్రారంభించాడు. నకిలీ తాళాలు తయారు చేసి దొంగతనాలకు పాల్పడేవాడు. దర్యాప్తు ప్రారంభించిన ఇంకొల్లు ఎస్‌ఐ షేక్ నాయబ్ రసూల్ పావులూరు పొలిమేర వీరాంజనేయస్వామి దేవాలయం వద్ద అరెస్టు చేశారు. అతని వద్ద 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు ఛేదించినందుకు సిఐ వి సూర్యనారాయణ సిబ్బందిని అభినందించారు.


పట్టణంలోని బంగ్లా రోడ్డును వైసీపీ జెండాలతో అలంకరించిన దృశ్యం

వైసిపి శ్రేణుల్లో 'నూతన' ఉత్సాహం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పట్టణంలో వైసీపీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో నూతన సంవత్సర వేడుకలను జరుపుకునేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. డిసెంబర్ 20న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని మొదలు ఈరోజు వరకు పట్టణంలోని వీధులన్నీ ఫ్లెక్సీలతో నింపేస్తున్నారు. ముఖ్యమంత్రి పుట్టినరోజుకు, నూతన సంవత్సర వేడుకలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య పేరుతో భారీ ఫ్లెక్సీలు వెలిశాయి. గత పది రోజుల నుంచి జెండాలు, తోరణాలతో వీధులన్నిటినీ అలంకరిస్తున్నారు. బంగ్లా రోడ్‌లో ఏర్పాటు చేసిన భారీ జెండాలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. జనవరి 1న సింగరకొండ నుంచి బంగ్లా రోడ్డు వరకు మోటారు బైకులతో భారీ ర్యాలీ నిర్వహించేందుకు నియోజకవర్గ స్థాయిలో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో 2024లో జరిగే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లుగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులపై పట్టు పూర్తిగా తనకేఉందని, అసమ్మతి లేదని నిరూపించుకునేందుకు కృష్ణ చైతన్య ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. టిడిపి శ్రేణులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా ఉంచేందుకే ముందస్తుగా 20 రోజుల నుంచి ఫ్లెక్సీ ఏర్పాటు చేశారని పలువురు టిడిపి అభిమానులు చెబుతున్నారు. ఏది ఏమైనా నూతన సంవత్సర వేడుకలు అద్దంకిలో కొత్త సాంప్రదాయాన్ని సృష్టించాయి.

రక్తదానం అభినందనీయం

డాక్టర్ వసంతం వీరరాఘవయ్య

ప్రజాశక్తి-రేపల్లె

కడప దర్గా బాబా సయ్యద్ షా అభినుల్లా జన్మ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో కడప దర్గా బాబా శిష్య బృందం ఆరిఫ్ నేతృత్వంలో 25 మంది యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ శిబిరంలో ముస్లిం పెద్దలు బాబా శిశు బృందం పాల్గొన్నారు. రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య నిర్వహణలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీర రాఘవయ్య మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే వ్యక్తి ప్రాణాలను కాపాడడమే అన్నారు. రక్తదానం చేయడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశాలు 90 శాతం తగ్గుతాయని వివిధ సర్వేల ద్వారా వెల్లడయ్యిందని పేర్కొన్నారు. 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయసు కలిగిన యువతీ యువకులు ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏల్చూరులో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని, భారతి సిమెంట్ అండ్ చెన్నాదాస్ ఎంటర్ ప్రైజెస్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో పాఠశాలలో చదువుతున్న 120 మంది బాలికలు ఉత్సాహంగా పాల్గొని సందేశాత్మక రంగవల్లులతో తెలుగువారి సంస్కృతిని చాటారు. ముగ్గుల పోటీ విజేతలకు త్వరలో బహుమతులు అందజేస్తామని భారతి సిమెంట్ అండ్ చెన్నా దాస్ ఎంటర్ ప్రైజెస్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలయ్య, భారతి సిమెంట్ డిస్ట్రిబ్యూటర్ చెన్నాదాస్, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, సౌరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

చంద్రబాబునాయుడుకు నీరా'జనం'

రింగ్ రోడ్డు వెంట ఉన్న గ్రామాలలో టిడిపి అధినేతకు ఘన స్వాగతం ● కట్టావారిపాలెంలో పచ్చాకు కూలీల సమస్యలను తెలుసుకున్న మాజీ సీఎం

ప్రజాశక్తి-కొండపి

కందుకూరు బహిరంగ సభలో జరిగిన ఘటనలో కొండపి మండలం పెట్లూరు గ్రామానికి చెందిన ఈదుమూడి రాజశ్వేరి మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పెట్లూరు గ్రామానికి వచ్చారు. పెట్లూరు గ్రామానికి వచ్చే దారిలో ప్రతి గ్రామంలో టిడిపి నాయకులతో పాటు, గ్రామస్తులు అంతా నీరాజనాలు పలికారు. జరుగుమల్లి అడ్డరోడ్డు వద్దనుంచి ప్రతి గ్రామంలో ప్రజలు చంద్రబాబునాయుడు వాహనాన్ని అడ్డుకోవడం జరిగింది. దిగి వచ్చేంతవరకు ప్రజలు, నాయకులు, అభిమానులు ఊరుకోలేదు. జరుగుమల్లి నుంచి చిరుకూరపాడు మీదుగా, కామేపల్లి వరకు జనంతో కిక్కిరిసి పోయింది. అక్కడ నుంచి కొండపి వరకు విపరీతంగా జనసందోహం ఉండడంతో పాటు వాహనాలు భారీగా తరలివచ్చాయి. చంద్రబాబునాయుడును కలిసి తమ బాధలను వివరించాలని కొందరు, బాబుని చూడడానికి మరి కొందరు వచ్చారు. కొండపిలోకి బాబురాగానే చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా జనం రావడంతో ఒక్కసారిగా కిక్కిరిసిపోయింది. పెట్లూరులో మృతి చెందిన ఈదుమూడి రాజేశ్వరి భర్త శ్రీనివాసాచార్యులకు రూ.15 లక్షల రూపాయలు చెక్కును అందించి కుటుంబ సభ్యులను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అక్కడ నుంచి కొండపి మీదుగా టంగుటూరు వరకు కొండపి మండలంలోని ఉన్న పెరిదేపి, మిట్టపాలెం, ముప్పవరం, చోడవరం, వెన్నూరు, చినవెంకన్నపాలెం, కె ఉప్పలపాడు గ్రామం వరకు చంద్రబాబుకు నీరాజనాలు పలికారు.

పచ్చాకు కూలీలతో మాట్లాడిన చంద్రబాబునాయుడు


ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రబాబు

కొండపి మండలంలోని కట్టావారిపాలెం గ్రామంలో పచ్చాకు అల్లుతున్న కూలీలతో చంద్రబాబునాయుడు మాట్లాడి పొగాకు అల్లినారు. వారి పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పొగాకు రైతులతో మాట్లాడారు. ఇటీవల మాండూస్ తుపాను వలన ఎంత నష్టం జరిగింది అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా పొగాకు పంట నష్టం వచ్చినట్లు రైతులు చంద్రబాబుకు వివరించారు. ఒక్కో ఎకరాకు 50 నుంచి 60 వేల వరకు నష్టం వచ్చిందని, ఇంత వరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని, పొగాకు రైతులతో పాటు అన్ని పంటలు వేసే రైతులు ఆరోపించారు. రైతుల ప్రభుత్వం అంటేనే టిడిపి ప్రభుత్వం అని అక్కడ గ్రామస్తులు అన్నారు. హుద్‌హుద్ తుపాన్ వలన నష్టపోయిన రైతులకు టిడిపి ప్రభుత్వం వెంటనే స్పందించిందని, ఇప్పుడు ఉన్న అధికార ప్రభుత్వం ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ప్రకాశం జిల్లా టిడిపి ఇన్‌ఛార్జి దామచర్ల జనార్దన్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య, రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరి రావిపాటి సీతమ్మ, కనిగిరి ఇన్‌ఛార్జి ఉగ్రనరసింహారెడ్డి, అశోక్‌రెడ్డి, కందుకూరు దివి శివరాం, ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య, జిల్లాలోని అన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జి రామయ్యచౌదరి, పెట్లూరు గ్రామ సర్పంచ్ ఆరెతోటి ఝాన్సీరాణి, ఆరెతోటి బాబురావు, కందిమళ్ల లక్ష్మీనారాయణ, మండలంలోని అన్ని గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


మంచంలో ఉన్న చిన్నారిని పరామర్శిస్తున్న చంద్రబాబునాయుడు

పార్టీ గెలుపునకు కృషి చేయాలి: ఎమ్మెల్యే అన్నా

ప్రజాశక్తి-గిద్దలూరు: ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి 2024 ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో రాచర్ల మండలం, గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని నూతన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశంలో ఎమ్మెల్యే అన్నా పాల్గొని మాట్లాడారు. సీఎం జగనన్న గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశారన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జగనన్న ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారన్నారు. నియోజకవర్గ వైసిపి పరిశీలకులు బంగారు శీనయ్య మాట్లాడారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

పిడిఎఫ్ ఎంఎల్‌సిల గెలుపు ఉద్యమాలకు స్ఫూర్తి

పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకున్న వారందరికీ తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి అభినందనలు తెలిపారు. ఉన్నత విద్యావంతుడనై, ప్రజా ఉద్యమాల్లో ఉన్న తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత మూడున్నరేళ్లుగా విద్యారంగంలో అనేక సంక్షోభాలు ఎదురయ్యాయని పేర్కొన్నారు. యూనివర్శిటీలకు నిధులు, నియామకాలు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విలీనాన్ని తీసుకొస్తే కేవలం పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే చట్టసభల్లో పోరాడారు. బస్‌యాత్ర చేసి ప్రజలను చైతన్యపరచి రాష్ట్రంలో కనీసం వెయ్యి పాఠశాలలను మూసి వేయకుండా నిలుపుదల చేశాం.

ప్రశ్నించేవారిపై ఉక్కుపాదం మోపుతున్నారు

ప్రస్తుతం అధికారంలో ఉన్న పాలకులు ప్రశ్నించే వారిపై ఉక్కుపాదం మోపుతున్నారని అన్నారు. ప్రజా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టేందుకు నిరసనలు తెలియజేస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఉద్యమం పేరు చెబితేనే భయపడేలా పోలీసులను అడ్డం పెట్టుకుని పాలన చేయడం శోచనీయం. ఆకాశాన్నంటే ధరలు, పన్నుల పెంపు, కనీస వేతనం లేకపోవడం సమస్యలుగా మారాయన్నారు. రెగ్యులర్ ఉద్యోగాలు, టైం స్కేల్ మాట అటకెక్కింది. సీపీఎస్ రద్దు చేయమంటే కప్పదాటు సమాధానాలు చెబుతున్నారు. కేంద్రం వ్యవహరిస్తున్న దుర్మార్గపు తీరుకు రాష్ట్ర పాలకులు వంతపాడుతున్నారు.

ఉద్యమాలే ఊపిరిగా పని చేస్తూ..

తాను ఉపాధ్యాయుడిని కాక ముందు నుంచి పోరుబాటలో ఉన్నా. 1984లో ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించాక 1986లో మొదటిగా మండలాలు ఏర్పడినప్పుడు లింగసముద్రం మండలం మొదటి యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శిగా, 1992లో జిల్లా కార్యదర్శి, 2000లో జిల్లా అధ్యక్షులు, తర్వాత రాష్ట్ర కార్యదర్శిగా, ఐక్య ఉపాధ్యాయ పత్రిక సంపాదకవర్గ సభ్యులుగా పని చేశా. అనేక ప్రభుత్వాలను, ఎంతోమంది పాలకులను చూశా. ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధంగా వ్యవస్థలను వాడుకోవడం ఎప్పుడూ లేదు. జీతాల కోసం ధర్నాలు చేసే రోజులు వచ్చాయి. ప్రస్తుత విద్యా శాఖ మంత్రి ఉపాధ్యాయ సంఘాలు సమస్యల కోసం డిమాండ్ చేయడం కాదు "కాళ్ల పట్టుకొని బతిమిలాడుకోవాలి అని వ్యాఖ్యానించడం" గర్హనీయమని అన్నారు.



ఉద్యోగుల బకాయిలకు అతీగతీ లేదు..

ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు గత మార్చి నుంచి రూ.రెండు వేల కోట్ల పిఎఫ్ క్లోజర్‌లు, లోన్లు, బకాయిలు, ఏపిజిఎల్‌ఐ బకాయిలు గత సంవత్సర కాలంగా కొనసాగుతున్నాయని చెప్పారు. పెన్షనర్స్ కరువు భత్యం బకాయిలు 60 నెలలవి పిఆర్‌సి నుంచి నేటికీ చెల్లించలేదు. సరండర్ లీవ్‌లు, సంపాదిత సెలవులు, బకాయిలు కోట్లాదిగా పేరుకొనిపోయాయి. సిపిఎస్ ఉద్యోగులు కట్టిన సొమ్ములు నేటికీ ఎన్ఎస్‌డిఎల్‌కు చేరలేదు. దాదాపుగా రూ.4,870 కోట్లు ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడుకుంది. మొత్తంగా రూ.20 వేల కోట్ల బకాయిలు చెల్లించాలి. ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం సిపిఎస్ రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి.

పోరాడి న్యాయం చేస్తున్నాం..

ఉపాధ్యాయులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరించిన డీఈవోలపై చర్యలు తీసుకునే వరకు పోరాడి ఉపాధ్యాయులకు న్యాయం జరిపామని వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. కానీ నేడు ప్రభుత్వం ఉద్యమం అంటేనే ఉక్కుపాదం మోపుతోందని విమర్శించారు. ఇలాంటి తరుణంలో కనీసం చట్టసభల్లోనైనా ఈ ప్రభుత్వాన్ని నిలదీయాలంటే నిజాయితీ, నిస్వార్థం, ధైర్యవంతులైన ప్రజాప్రతినిధులు అవసరం ఉందన్నారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులుగా సామాజిక ఉద్యమాలలో ఉన్న వారిని, మచ్చలేని వారినే ప్రకటించారు. ఆదరించి 2023 మార్చిలో జరిగే ఎన్నికల్లో గెలిపించి ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ఎలుగెత్తి చాటాలని కోరారు.


మాట్లాడుతున్న యద్దనపూడి డిటి ఇ మస్తాన్‌రావు

హక్కులతో పాటు విధులు కూడా ముఖ్యమే..

ప్రజాశక్తి-యద్దనపూడి

మండలంలోని అనంతవరం గ్రామంలో శనివారం సాయంత్రం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. డిటి మస్తాన్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు విధులు కూడా కలిగి ఉన్నాడని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారికి తెలిపి వాటికి తగిన పరిష్కారం పొందాలని అన్నారు. కార్యక్రమంలో విఆర్ఓ శేషు, హాస్టల్ వార్డెన్ రాజేశ్వరి, ఎఎన్ఎం అనంతలక్ష్మి, విఆర్ఎ సుబ్బారావు, గ్రామస్తులు ప్రేమ్ కుమార్, రాకీ, జెవెల్ రాజు, కృపారావు, వాలంటీర్లు రామకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గొట్టిపాటి న్యూ ఇయర్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అద్దంకి



నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ ఇంటి వద్దనే ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కోరారు. ఈ సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. గత (2022) సంవత్సరం అన్నివర్గాల ప్రజల్ని చాలా ఇబ్బందులకు గురిచేసిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇటీవల కురిసిన అధిక వర్షాలతో మొక్కజొన్న, శనగ, ప్రత్తి, మిర్చి, వరి పంటలు దెబ్బతిని రైతాంగం పెద్ద ఎత్తున నష్టపోయిందని పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఏలూరి నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్



నూతన సంవత్సరం 2023ను పురస్కరించుకొని తెలుగు ప్రజలకు టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఆంగ్ల సంవత్సరం పౌరులందరికీ శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, సంతోషాలను అందించాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం ఉజ్వల భవిష్యత్తు కోసం ఎదురు చూడడానికి, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి ప్రేరణనిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కొత్త ఏడాదిలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఏలూరి పిలుపునిచ్చారు.


నాగులపాలెంలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ

ప్రజాశక్తి-పర్చూరు: పర్చూరు మండలంలోని నాగులపాలెం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. జడ్‌పిటిసి సభ్యురాలు కొల్లా గంగాభవాని, ఎంపిపి మేకా ఆనందకుమారి చేతుల మీదుగా ట్యాబ్స్ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చేపట్టిన అమ్మఒడి కార్యక్రమం కింద 8వ తరగతి చదువుతున్న 92 మంది విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి విశ్వరాణి, మాజీ జడ్‌పిటిసి కొల్లా సుభాష్‌బాబు, ఉపాధ్యాయులు ఏ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బ్రహ్మేంద్రనాథ్ సిబ్బంది పాల్గొన్నారు.

రద్దు చేసిన రేషన్ కార్డులు, పింఛన్లను

పునరుద్ధరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన పింఛన్లు, రేషన్ కార్డులను వెంటనే పునరుద్ధరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి.హనీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో గిద్దలూరు డివిజన్ సిపిఎం శాఖ సమావేశం బి.నరసింహులు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డి.హనీఫ్ పాల్గొని మాట్లాడుతూ గిద్దలూరు పట్టణం 16వ వార్డు కష్ణ నగర్‌లో సైడ్ కాలువలు, రోడ్లు నిర్మించాలని ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా చూడాలన్నారు. సగిలేరు నది నుంచి రక్షణ కోసం గోడ నిర్మాణం చేపట్టాలన్నారు. నదిలో ముళ్ళపొదలు తొలగించి ముంపు ప్రాంత వాసులను కాపాడాలన్నారు. రాచర్ల రోడ్డులో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలన్నారు. రాబోయే వేసవికాలంలో గిద్దలూరు పట్టణంలో ప్రజలకు నిత్యం తాగునీరు సరఫరా చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీలకు నిధులు, అధికారాలు బదలాయించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ఎన్నికల హడావుడి సష్టిస్తున్నాయని వైసిపి గడపగడపకూ ప్రభుత్వమంటూ ఓట్లను అర్జిస్తున్నట్లు తెలిపారు. టిడిపి ఇదేం కర్మ రాష్ట్రానికి అంటూ తమకే ఓట్లు వేయాలని ప్రజలను కోరుతున్నట్లు తెలిపారు. జనసేన వివాహి యాత్ర ఇలా పార్టీలు ఎన్నికల హడావుడిలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిత్యం పని చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో సిపిఎం కార్యకర్తలు, నాయకులు ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి టి.ఆవులయ్య, బి.నరసింహులు, సుజాత, మహేశ్వరరావు, అల్లూరిస్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్



ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-2023 మెడికల్ క్యాలెండర్‌ను ఒంగోలు నగరంలోని ప్రముఖ వైద్యులు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ కాపా అనిల్ కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు, వైద్యనిపుణులు డాక్టర్ బి.ఆంజనేయరెడ్డి, యు.శ్రీనివాసులు, పోకూరి శ్రీనివాస్, డాక్టర్ పవన్‌కుమార్, డాక్టర్ చివుకుల శ్రీధర్, సిజిఎం సాతులూరి నరసింహమూర్తి, మార్కెటింగ్ మేనేజర్ సైదా, ప్రజాశక్తి డెస్క్ఇన్‌ఛార్జి ఆర్.తారక రామారావు, జిల్లా ఇన్‌ఛార్జి వివేకానంద, ఒంగోలు విలేకరి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి, ఒంగోలు



ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అరుణ వెంకటాద్రి

ప్రజాశక్తి క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ స్త్రీ శిశు సంక్షేమ ఛైర్పన్ మరియు జడ్‌పిటిసి మారెడ్డి అరుణవెంకటాద్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి డెస్క్ఇన్‌ఛార్జి తారకరామారావు, జిల్లా ఇన్‌ఛార్జి వివేకానంద, కొండపి రిపోర్టర్ కె.రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- కొండపి

మంత్రి సురేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడాదిలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. కొత్త ఆశలు, కొత్త ఆకాంక్షలతో ఉత్సాహంగా కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని భగవంతున్ని ప్రార్థించారు.

ఎమ్మెల్యే బాలినేని శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కొత్త ఆశలు, కొత్త ఆకాంక్షలతో ఉత్సాహంగా కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని భగవంతున్ని ప్రార్థించారు.

వాలీబాల్ జిల్లా బాలబాలికల జట్లు ఎంపిక

ప్రజాశక్తి -శింగరాయకొండ

ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్- 14, అండర్-17 బాలబాలికల వాలీబాల్ జిల్లా జట్ల ఎంపికలు శింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ పోటీలను ప్రముఖ వైద్యులు డాక్టర్ హరిబాబు ప్రారంభించారు. ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుంచి 50 పాఠశాలలకు చెందిన 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలికలను అండర్- 14, 17 జిల్లా జట్లకు ఎంపిక చేశారు. అండర్ -17 విభాగంలో ఎంపికైన క్రీడాకారులకు కరేడు, నేరేడుపల్లిలో జనవరి 11 నుంచి 20 వరకూ కోచింగ్ క్యాంపు నిర్వహిస్తారు. అనంతరం తుది జట్టును ఎంపిక చేస్తారు. ఈనెల 20 నుంచి కర్నూల్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో పాల్గొంటారు. ఈ ఎంపికలను జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా పిఇటిలు, పీడీ ల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు హరే రామ్, పీడీలు మాల్యాద్రి, జంషీర్ , కొండపి జోన్ ఉపాధ్యాయులు మోహన్, కిరణ్ కుమార్, వెంకట్రావు, ప్రసాద్ , విజయ్ కుమార్ ,నామా చంద్రశేఖర్, వెంకట్రావు ,ప్రభాకర్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు చిరంజీవి రెడ్డి ,వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీనయ్య పాల్గొన్నారు. ఎంపికల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు డాక్టర్ హరి బాబు హరిబాబు, ఆమంచర్ల విజయ్ నాయుడు కుమార్ , షేక్ ముజీబ్ భోజన వసతి కల్పించారు.



జిల్లా జట్లకు ఎంపికైన క్రీడా కారులు

ప్రజా సంక్షేమమే ధ్యేయం : బాలినేని

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 33వ డివిజన్ జర్నలిస్టుకాలనీ, శివప్రసాద్ కాలనీలలో బాలినేని శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. డివిజన్ కార్పొరేటర్ పెద్దిరెడ్డి నియంతకుమారి, వైసిపి నాయకులు పెద్దిరెడ్డి బాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు షేక్ రఫీదా, నాగూర్ ఇంటి వద్ద అల్పాహారం అనంతరం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆప్రాంత ప్రజలు బాలినేనికి ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి, తిలకం దిద్ది స్వాగతించారు. జర్నలిస్టుల కాలనీలలో పలువురు జర్నలిస్టుల ఇళ్లకు వెళ్లిన బాలినేని శ్రీనివాసరెడ్డి పలు విషయాలు వారితో చర్చించారు. వారి కుటుంబసభ్యులతో కొద్దిసేపు మాట్లాడారు. వారి యోగ, క్షేమాలు అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, కమిషనర్ వెంకటేశ్వరరావు, బిసిసెల్ జిల్లా అధ్యక్షుడు కఠారి శంకర్, స్థానిక నాయకులు పందిటి జేమ్స్, సయరాంరెడ్డి, నాగిరెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కొట్టే శ్రీను, నగర నాయకులు దామరాజు క్రాంతికుమార్, తోటపల్లి సోమశేఖర్, గోవర్ధన్‌రెడ్డి, 32వ డివిజన్ కార్పొరేటర్ తాడి కృష్ణలత, మహిళా నాయకులు తమ్మినేని మాధవి, సువర్ణ పాల్గొన్నారు.



గడప గడపకూలో ఎమ్మెల్యే బాలినేని

నేడు 'దాచూరి' మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జిబిఆర్ ఫౌండేషన్ సహకారంతో బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించే రెగ్యులర్ మెడికల్ క్యాంపు ఆదివారం ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు స్థానిక నెల్లూరు బస్టాండ్‌లోని డిఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకట్రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపాల శివన్నారాయణ, డాక్టర్ బి.హరిబాబు, డాక్టర్ ఎస్.సందీప్, డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ బి.శరత్, డాక్టర్ ఎస్.ధీరజ్‌బాబు, డాక్టర్ ఎల్. జాన్ రిచర్డ్స్, డాక్టర్ జి. చైతన్య, డాక్టర్ బి. జవహర్, డాక్టర్ జివి. సుబ్బారెడ్డి, డాక్టర్ ఎం. రవితేజ, పాల్గొని వైద్య సేవలందిస్తారని తెలిపారు. రెండునెలలకు సరిపరా మందులు రూ.200, తక్కువ ధరకు ఇన్సులిన్ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. పాత, కొత్త పేషెంట్లు ఒక రోజు ముందు టెస్టులు చేయించుకొని రిపోర్టులతో మెడికల్ క్యాంపు రావాలని కోరారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వివరాలకు 9490300076 సెల్ నంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

పోలీస్ సిబ్బంది ఆటల్లో ప్రతిభ చూపి బహుమతులు సాధించడం అభినందనీయమని ఎస్‌పి మల్లికగర్గ్ అన్నారు. ఎస్‌పి కార్యాలయంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ చాటిన సిబ్బందిని శనివారం అభినందించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఈ నెల 16, 17 తేదీల్లో నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో రాష్ట్ర స్థాయిలో 41 మాస్టర్స్ అథ్లెటిక్స్ నిర్వహించినట్లు తెలిపారు. అందులో వివిధ విభాగాల్లో జిల్లా పోలీసు సిబ్బంది 33 పతకాలు సాధించినట్లు తెలిపారు.

విజేతలు వీరే.........

ఆర్.రాంబాబు రూరల్ సిఐ ఒంగోలు (100 మీటర్లు వెండి పతకం), ఎస్‌కె.ఖాశీం ఆర్‌ఎస్‌ఐ డిటిసి (షాట్‌పుట్, డిస్కస్‌లో స్వర్ణం, జావెలిన్ లో (కాంస్యం), ఎస్.వరలక్ష్మి ఎఎస్‌ఐ ఒంగోలు తాలూకా (5 కెఎం, 1500 మీట్ లో స్వర్ణం, 400, 100 రిలేలో కాంస్యం), ఎం.వెంకటలక్ష్మి ఎఎస్‌ఐ మద్దిపాడు 100 మీటర్లు స్వర్ణం, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్‌లో కాంస్యం), స్పొట్ టీం కానిస్టేబుల్స్ జి.నాగార్జున నాయక్ (5 కెఎం, 800, 400 లో కాంస్యం, 400 రిలేలో స్వర్ణం), కె.శ్రీనివాసరావు (5కెం, డిస్కస్‌లో వెండి, జావెలిన్ త్రోలో కాంస్యం, 400 మీటర్స్ రిలేలో స్వర్ణం), సిహెచ్. నాగయ్య 400 రిలే స్వర్ణం, 10 కెఎం, 400 రిలే లో కాంస్యం, 400, 800లో వెండి), జె.కిరణ్ (10 కెఎం, 5 కెఎంలో వెండి), పి.అంకరావు 100 మీటర్లకు కాంస్యం, కె.సురేష్ షాట్‌పుట్ డిస్కస్‌లో కాంస్యం, కె.విష్ణువర్ధన్ 10 కెఎం, 400లో కాంస్యం, 800 మీటర్లలో వెండి పతకాలు సాధించారు.

మున్సిపాలిటీని తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే బుర్రా

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ సిబ్బంది అజెండాను చదివి వినిపించగా సభ్యులు ఆమోదించారు. తీగలగొందిలో మాంసం మార్కెట్లు, వైన్ షాపులు ఉండటం వలన ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని పక్కనే పార్కు ఉండగా మరింత ఇబ్బందికరంగా ఉందని సమస్యను పరిష్కరించేందుకు కృషిచేయాలని కౌన్సిలర్ దేవకి రాజీవ్ కోరారు. అనంతరం ఎమ్మెల్యే బుర్రామధుసూదన్ యాదవ్‌ను పాలకవర్గం ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కమిషనర్ నారాయణరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్లు పులిశాంతి, మాణిక్యరావు,కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కథల పోటీలు

మార్కాపురం రూరల్ : తెలుగు భాషా ఔన్నత్యంలో భాగంగా స్థానిక శ్రీ వివేకానంద విద్యా పీఠంలో జనవరి 12 న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సహదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు భాషా కవితలు, కథల పోటీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వైజ రామకోటేస్వర రావు మాట్లాడుతూ సహదయ ఫౌండేషన్ ఆధ్యర్యంలో విద్యార్థులకు తెలుగు భాషపై పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహదయ ఫౌండేషన్ సభ్యురాలు బెల్లంకొండ భారతి. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ తాజుద్దీన్ , కోశాధికారి బొంతల సుధాకరరావు, ఫౌండేషన్ సభ్యులు బ్రహ్మణి,కొల్లి విజయ, సుబ్బు, శ్రీధర్ పాల్గొన్నారు.

పంటల సాగుపై అవగాహన

తర్లుపాడు : మండలంలోని చెన్నారెడ్డిపల్లె గ్రామ సచివాలయంలో ఆత్మ ప్రకాశం జిల్లా వారి ఆధ్వర్యంలో మార్కాపురం వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని రైతులకు కంది, పత్తి, వరి, మినుము, మిరప పంటసాగుపై శనివారం అనగాహన కల్పించారు. రైతులకు సాగు ఖర్చు తగ్గించుకొనేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయసంచాలకులు సిహెచ్.రమాదేవి, మర్కాపురం ఎఒ డి.శ్రీనివాసరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

చీమకుర్తి : మండల పరిధిలోని మువ్వావారిపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మద్దిపాడు ఎఎంసి మాజీ ఛైర్మన్ మారం వెంకారెడ్డి శనివారం నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అంది స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రవి, మాజీ ఉపసర్పంచి వెంకటేశ్వరరెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.

బధిరులకు దుప్పట్లు,పండ్లు పంపిణీ

స్థానిక ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాలలోని విద్యార్థులకు అభయకళారాధన ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభయకళారాధన అధ్యక్షుడు మద్దాళి మాధవరావు, పాఠశాల కరస్పాండెంట్ అంజిరెడ్డి, చిరంజీవి, నాగరాజు, సుబ్బారెడ్డి, పద్మావతి, శ్రీనివాసులరెడ్డి, దొరబాబు, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

చౌటపాలెంలో 'గడపగడపకూ'

పొన్నలూరు : మండల పరిధిలోని చౌటపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు గడప గడపకూ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అనుమల ప్రసాద్, మాజీ సర్పంచి బాలకోటిరెడ్డి, అన్ని గ్రామాల వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రతాప్ కుమార్‌కు సత్కారం

సంతనూతలపాడు రూరల్ : ఒంగోలు డివిజన్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గుమ్మలంపాడు గ్రామ కార్యదర్శి ప్రతాప్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. మండలంలోని గుమ్మలంపాడు గ్రామ సచివాలయంలో శనివారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివద్ధికి ప్రతాప్ కుమార్ ఎనలేని కషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి షేక్ పాశ్చాసాహెబ్, సొసైటీ అధ్యక్షుడు శివరామయ్య , ఉప సర్పంచి ఎం. దామోదర్ రావు పాల్గొన్నారు.

పంటలు పరిశీలన

దర్శి : శిక్షణ పొందిన విద్యార్థులు ప్రత్యక్షంగా పంటలు గురించి తెలుసుకోవాలని శాస్త్రవేత్త డాక్టరు రాజేష్‌చౌదరి, పి. భద్రాచలం తెలిపారు. దర్శి, బసవాపురం గ్రామాల్లో సాగు చేసిన పంటలపొలాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలలో పాలిటెక్నిక్ చదివే విద్యార్థులు ప్రాక్టికల్స్ సందర్భంగా ప్రత్యక్షంగా వరి పొలాలను పరిశీలించాలన్నారు. వరిలో శత్రు పురుగురు, మిత్ర పురుగులు వాటి ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

రూ. 20 కోట్లతో అభివృద్ధి పనులు

మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల

ప్రజాశక్తి-మార్కాపురం




మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్

మార్కాపురం మున్సిపాలిటీలో రాబోవు కాలంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ పేర్కొన్నారు. మున్సిపాలిటీలో అభివృద్ధి కోసం రూ. 35 కోట్ల మేర అవసరమన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సహకారంతో మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ శ్రీలక్ష్మితో మున్సిపాలిటీలో అవసరమైన నిధుల విషయాన్ని మంత్రి డాక్టర్ సురేష్ చర్చించారన్నారు. రూ. 20 కోట్ల మేర నిధులు ఇచ్చేందుకు సూచనప్రాయంగా అంగీకరించినట్లు చెప్పారు. ప్రతిపాదిత పనుల్లో 60 శాతం పనులను పూర్తి చేసుకునేందుకు రూ. 20 కోట్ల నిధులు దోహదపడ ొతాయన్నారు. స్థానిక శ్రీపొట్టి శ్రీరాములు మున్సిపల్ కౌన్సిల్ హాలులో కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల మాట్లాడుతూ పై విషయాన్ని వెల్లడించారు. టిడిపికి చెందిన ప్రతిపక్ష కౌన్సిలర్ యేర్వ వెంకటనారాయణరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో పింఛన్ల తొలగింపు గుబులు రేపుతోందన్నారు. అధికార పార్టీకి చెందిన మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ తన వార్డులో కనీసం వీధి దీపాలు కూడా వెలిగించుకోలే పోతున్నామన్నారు. ఫాగింగ్ చేయడం లేదన్నారు. 9వ వార్డు కౌన్సిల్ మొఘల్ సిరాజ్‌తుల్లా బేగ్ మాట్లాడుతూ కూరగాయల మార్కెట్‌లో దళారులు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. టిడిపికి చెందిన 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య మాట్లాడుతూ ఆవులు రోడ్లపై రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయన్నారు. దీనిపై మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ స్పందించారు. ఇకపై ఆవులు వీధుల్లో సంచరిస్తే మున్సిపాలిటీ ఏర్పాటు చేయనున్న దొడ్లో తోలుతామన్నారు. ఆవు యజయానికి రూ. 2వేలు జరిమానా విధిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరికుమార్, డిఇ షేక్ సుభానీ, ఎఇ పి.ఆదినారాయణ, మేనేజర్ ఎస్.శ్రీనివాసన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, ఆర్ఒ బి.రంగారావు, ఆర్ఐ జహంగీర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో మెరుగైన సేవలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్



మాట్లాడుతున్నఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. స్థానిక ఎస్‌సి, బిసి కాలనీలోని డ్వాక్రా బజారులో మండల పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో ఎంపీపీ పోరెడ్డి అరుణ అధ్యక్షతన శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన వారందరకీ సంక్షేమ పథకాలు అందేలా సచివాయ సిబ్బంది, వాలంటీర్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి నారు బాపన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బొగ్గు రవి, చెన్నా రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, రాష్ట్ర ఆరెకటిక కార్పొరేషన్ డైరెక్టర్ సవ్వాని నారాయణమ్మ, వైస్ ఎంపిపిలు బండి లక్ష్మీదేవి, దేవెండ్ల లక్ష్మమ్మ, మాజీ జడ్‌పిటిసి జవ్వాజి రంగారెడ్డి, మాజీ ఎంపిపి మాల కొండయ్య, మంగమూరి పోలయ్య, ఎంపిటిసిలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు తతితరులు పాల్గొన్నారు.

రాక్‌వెల్ స్కూల్ విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-మార్కాపురం



పతకాలు సాధించిన విద్యార్థులు

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 28 నుంచి 30 వరకూ నిర్వహించారు. ఈ పోటీల్లో మార్కాపురం లోని రాక్‌వెల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొని సత్తా చాటారు. అండర్-17 బాలుర విభాగంలో సి.రామ్ భరత్, అండర్-14 విభాగంలో లోకేష్, సి.అమరేందర్‌రెడ్డి, డి.సాధిక్ కాంస్య పతకాలు సాధించారు. విజేతలను స్కూల్ ఛైర్మన్ వెన్నా పోలిరెడ్డి, డైరెక్టర్ వెన్నా నాగార్జునరెడ్డి శనివారం అభినందించారు.

మరియమ్మకు మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నివాళి

ప్రజాశక్తి-వెలిగండ్ల



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

మండల పరిధిలోని ఇమ్మడిచెరువు గ్రామానికి చెందిన టిడిపి నాయకురాలు పల్లెపోగు లలితమ్మ కుమార్తె పల్లెపోగు మరియమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి కనిగిరి నియోజక ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహరెడ్డి మరియమ్మ మతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేవలం ఇంద్రభూపాల్‌రెడ్డి, టిడిపి బిసి సెల్ నాయకులు హరికష్ణ, మోటాటి సుబ్బారెడ్డి, మహిళా నాయకురాలు పల్లెపోగు చిన్ని, గుంటక జయరామిరెడ్డి, పెరుగు శివనారాయణ పాల్గొన్నారు.

లక్ష్మణ రెడ్డికి చందాలు ఇవ్వొద్దు

టంగుటూరు : రాష్ట్ర మధ్య విమోచన ప్రచార కమిటీ మాజీ ఛైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డిని నమ్మి ఎవరూ చందాలు ఇవ్వొద్దని కారుమంచి గ్రామ మాజీ సర్పంచి, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ వైసిపి నాయకులు ఆనం సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మణ రెడ్డి అవినీతి ఆనం సత్యనారాయణ రెడ్డి, పలువురు వైసిపి నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆనం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత మూడేళ్లలో 2 కోట్లకు పైగా చందాలు వసూలు చేసి ఒక్క రూపాయి కూడా గ్రామ అభివద్ధికి లక్ష్మణ రెడ్డి ఖర్చు చేయలేదని ఆరోపించారు. మా ఊరు అభివద్ధి కమిటీ పేరుతో చందాలు వసూలు చేస్తున్న లక్ష్మణ రెడ్డి ఏనాడైనా ఆ కమిటీతో సమావేశం నిర్వహించాడా అని ప్రశ్నించారు. లక్ష్మణ రెడ్డి వసూలు చేసిన చందాల ఖర్చుపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఆనం సత్యనారాయణ రెడ్డి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మల్లవరపు రాఘవరెడ్డి, మన్నం వెంకయ్య, దుగ్గిరాల పేర్రాజు, ఉప్పలపాటి సత్యనారాయణ రాజు, దాసరి సుబ్బారావు, వాకా బాలకష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ కంజుల వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

చెంచు గిరిజనుల అభివృద్ధికి కృషి

పెద్దదోర్నాల : చెంచు గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ కమిషనర్ రావత్ తెలిపారు. మండలంలోని తమ్మలబైలు చెంచుగూడెంలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా చెంచు గిరిజనులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కరెంటు, గృహాలు, విద్య, మంచినీరు, ఉపాధి హామీ సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు అనంతరం చెంచు స్వాతంత్ర్య సమరయోధులు కుడుముల పెద్ద బయన్న, హనుమంతప్ప విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఏపీవో మురళి, చెంచు గిరిజనులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దదోర్నాల : ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టిఎస్. రాజేంద్ర కుమార్ కుటుంబ సభ్యులను రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శనివారం పరామర్శించారు. తొలుత రాజేంద్ర కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సురేష్ సోదరుడు జార్జి విద్యా సంస్థల సెక్రటరీ డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

వెలిగండ్ల : గ్రామ కన్వీనర్లుగా నియమితులైన వారు వాలంటీర్లను సమన్వయం చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కనిగరి ఎమ్మెల్యే మధుసూదన్‌యాదవ్ తెలిపారు. గ్రామ కన్వీనర్లతో ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరెకటిక ఛైర్మన్ దాదాలక్ష్మీ కుమారి, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పెరుగు మురళీకష్ణ, ఎంపిడిఒ తాతపూడి సుకుమార్, ఎంపిపి రామనమహాలక్ష్మి, వైస్ ఎంపిపిలు తాతపూడి మేరీపుష్ప, భారతి, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచి తాటిపూడి సురేష్‌బాబు, మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, సింగల్‌విండో మాజీ అధ్యక్షుడు పొల్లా సుబ్రహ్మణ్యం, వైసిపి మండల కన్వీనర్ వెంకటరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు ఎలిక రమణయ్య, నాయకులు నాగూర్ యాదవ్, వెంకటరామయ్య, కో ఆప్షన్ సభ్యుడు హమీద్, వాలంటీర్లు పాల్గొన్నారు.

సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ

సంతనూతలపాడు రూరల్ : తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ చేశారు. మైనంపాడు రైతు భరోసా కేంద్రం వద్ద ఎంపిపి బి.విజయ, జడ్‌పిటిసి దుంపా రమణమ్మ చేతుల మీదుగా శనివారం రైతులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎఒ పావని మాట్లాడుతూ తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిన్న పొగాకు, పత్తి, అలసంద తదితర పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించ నున్నట్లు తెలిపారు.

ఉత్సాహంగా ఎస్ఎఫ్ఐ సాంస్కృతిక సంబరాలు

ప్రజాశక్తి-రేపల్లె

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రేపల్లె కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సౌజన్యంతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సాంస్కృతిక సంబరాలు 2022ను స్థానిక శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ కళ్యాణ మండపం రేపల్లెలో నిర్వహించారు. ఈ సాంస్కృతిక పోటీలకు రేపల్లె పట్టణంలో ఉన్న వివిధ స్కూల్స్, కళాశాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక నత్యం, పాటలు, డాన్స్ మరియు లఘు నాటికలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేపల్లె డివిజన్ డిఎస్పి టి మురళీకృష్ణ, మరియు పట్టణ సిఐ విజయచంద్ర హాజరై బహుమతులు అందజేశారు. డిఎస్పీ టి మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఉల్లాసం పొందాలి అంటే సాంస్కృతిక పోటీల ద్వారా సాధ్యమవుతుం దని అన్నారు. సిఐ విజయచంద్ర మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ



సాంస్కృతిక పోటీల్లో విజేతలకు బహుమతులిస్తున్న ఎస్ఐ, సిఐ

లాంటి సంఘాలు విద్యార్థుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి మనోజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అంటే చదువులే కాదు ఆటల్లోనూ పాటల్లోనూ డాన్స్‌లో కూడా ముందు ఉండాలని అన్నారు. ఈరోజు ఈ సాంస్కృ పోటీల్లో పాల్గొనటానికి వచ్చిన విద్యార్థులకు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కళాశాల యాజమాన్యాలకు అభినందనలు తెలిపారు. ఎస్ఎఫ్ఐ రేపల్లె పూర్వ నాయకులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ రేపల్లెలో విద్యార్థులను సాంస్కృతిక రంగం వైపు ప్రోత్సహించేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సాంస్కృతిక సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేదిక విద్యార్థుల్లో ఉన్న టాలెంట్ గుర్తించేందుకు దోహదపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విజయ్ చంద్ర, మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జి పాపారావు, కె రత్నాకర్ బాబు, డాక్టర్ కే వాసుదేవరావు, కె సాయి ప్రసాద్, ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా కార్యదర్శి బి ఆర్య, రేపల్లె అధ్యక్ష కార్యదర్శులు కెవి లక్ష్మణరావు, సూర్య ప్రకాష్, గర్ల్స్ నాయకురాలు కళ్యాణి, ఎస్ఎఫ్ఐ నాయకులు బాల, శివశంకర్, సాయి హేమ నాగశ్రీ, మాధురి, మధు, హర్షిత వివిధ స్కూల్స్ కళాశాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ జెండాకు సెల్యూట్ చేస్తున్న విద్యార్థి నాయకులు

ఎస్ఎఫ్ఐ పతాకావిష్కరణ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 53 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాపట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణం లో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలు కలిగిన ఎస్ఎఫ్ఐ పతాకాన్ని కళాశాల ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు గణేష్ నాయక్ ఎగరవేశా రు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ 1970 డిసెంబర్ 27 నుంచి 31 వరకు కేరళలోని త్రివేండ్రంలో జరిగిన అఖిల భారత విద్యార్థుల సమావేశంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)ను స్థాపించినట్లు తెలిపారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు విద్యార్థులు చదువులో ఎదురయ్యే అనేక సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికీ విద్య, ఉపాధి కల్పించేందుకు ఎస్ఎఫ్ఐ అనేక విధాలుగా, కార్యక్రమాలను రూపొందిస్తోందని అన్నారు. విద్యలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాటం నిర్వహిస్తోందని అన్నారు. 53 ఏళ్ల క్రితం ఎస్ఎఫ్ఐ తీసుకున్న లక్ష్యాలకు నేడు ఎంతో ఆవశ్యకత, అవసరం ఉందని, విద్యలో మతోన్మాదం, కాషాయీకరణ, ఆర్ఎస్ఎస్ ఎజెండాకు అనుకూలంగా తీసుకొస్తున్న నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అదేవిధంగా బాపట్ల పట్టణంలో విద్యార్థులకు అనేక రూపాల్లో సమస్యలు ఉన్నాయని ఎస్ఎఫ్ఐ వాటి పరిష్కారానికి భవిష్యత్తులో కార్యచరణ రూపొందించబోతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు శరత్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్



గ్రీన్ అంబాసిడర్లను సన్మానిస్తున్న జడ్‌పి వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ

గ్రామాభివృద్ధికి గ్రీన్ అంబాసిడర్ అందిస్తున్న సేవలు మరువలేనివని జడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ అన్నారు. శనివారం మార్టూరు పంచాయతీ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా గ్రీన్ అంబాసిడర్‌లను పంచాయతీ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి వీధి వీధి తిరిగి, చెత్త సేకరిస్తూ సేవాభావంతో విధులు నిర్వహిస్తున్న గ్రీన్ అంబాసిడర్లను ప్రతిఒక్కరూ అభినందించాలని పేర్కొన్నారు. అనంతరం ఆరోగ్య కార్యకర్తలు, గ్రీన్ అంబాసిడర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్టూరు గ్రామ సర్పంచ్ భూక్యా సుమితాబాయి, రాజానాయక్, బాపట్ల మైనారిటీ సెల్ అధ్యక్షులు గడ్డం మస్తాన్‌వలి, కారుచోల సులేమాన్, అట్లూరి సుకుందరావు, మైలా నాగేశ్వరరావు, పుట్టా స్వామి, బండి రామయ్య, కొమెర సుబ్బయ్య, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, వైసిపి నాయకులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కోలలపూడిలో..

కోలలపూడిలో గ్రామసర్పంచ్ మోరపాకుల సతీష్ ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్‌లను మార్టూరు డిప్యూటీ తహశీల్దార్ షేక్ మెహతాజ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది శామ్యూల్, వేదమణి, రేష్మ, అంజని, నాగలీల, వాలంటీర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్ పంపిణీ చేస్తున్న మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య

ప్రజాశక్తి-చీరాల: పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌ని కానుకగా అందించారని చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక చీరాల ఏఆర్ఎం హైస్కూల్ విద్యార్థులకు శనివారం 8వ తరగతి విద్యార్థులకు, టీచర్లకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌ల పంపిణీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు ట్యాబ్ ఉచితంగా పంపిణీ చేస్తున్నారని, డిజిటల్ విద్యను విద్యార్థులకు అందించాలనే సంకల్పంతో ఇటువంటి మహత్తర కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారని, ఇంగ్లీష్ మీడియంలో 10వ తరగతి పరీక్ష రాసేలా పిల్లలను సన్నద్ధం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి సల్మాన్ పాఠశాల ఉపాధ్యాయులు వెలుగొండారెడ్డి, మంత్రి కృష్ణ మోహన్, వై గాంధీ, శివ వరప్రసాద్, పావని బాలచంద్ర రమణారావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్‌బాబు, మున్సిపల్ కమిషనర్ ఏసయ్య, 9వ వార్డు కౌన్సిలర్ మల్లెల లలిత, మల్లెల రాజశేఖర్, మామిడాల రాములు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



స్వీట్లు కొనుగోలు చేస్తున్న వినియోగదారుడు

వ్యాపారాలు కళకళ

ప్రజాశక్తి-పర్చూరు: నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా పర్చూరులో 10 దుకాణాల్లో స్వీట్లు అందంగా అలంకరించారు. చీరాల రోడ్డులోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వీటు షాపు యజమాని సమ్మెట శ్రీనివాసరెడ్డి 70 రకాల స్వీట్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. వీటిలో కాజు కేక్, బెంగాలి రసగుల్లా, బెంగాలి పాన్, గులాబ్‌జామ్, యాపిల్, పైనాపిల్ వంటి రకాలు ప్రధానంగా ఉన్నాయన్నారు. కిలో రూ.140 నుంచి 600 వరకు రకాన్ని బట్టి ఉన్నాయన్నారు. సాధారణ అమ్మకాలే జరుగుతున్నాయని, తుఫాను ప్రభావంతో రైతులు డీలాపడి అమ్మకాలు తగినంతగా లేవని తెలిపారు. పెరిగిన నిత్యావసరాల ధరల ప్రభావం కూడా న్యూ ఇయర్ వేడుకులపై పడినట్లు చెబుతున్నారు. ఆదాయాలు తగ్గడం, ఖర్చులు పెరగడం వల్ల పండుగలకు దూరమవుతున్నామని పలువురు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా పూలమార్కెట్‌లో కేజి రూ.40 ఉండే పూలు రూ.60కి పెరిగిందని, నూతన సంవత్సర వేడుక, ముక్కోటి ఏకాదశి, వెంట వెంటనే రావటం వల్ల పూలకు గిరాకీ పెరిగిందని, రేట్లు ఎక్కువ పెట్టి కొనుగోలు చేయాల్సి వచ్చిందని అన్నారు. అమ్మకాలు మాత్రం నామమాత్రంగా ఉన్నాయని యజమాని తెలిపారు. ఏదైనా కొత్త సంవత్సరం ఉత్సాహం అంతగా లేనట్లుగానే అనిపిస్తుంది.



సమావేశంలో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్

ప్రజలకు సకాలంలో సేవలు అందించాలి

కార్యదర్శి కిరణ్ కుమార్

ప్రజాశక్తి-చీరాల

సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు అందరూ బాధ్యతగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సకాలంలో సేవలు అందించి పంచాయతీ అభికృద్ధికి సహకరించాలని రామకృష్ణాపురం పంచాయతీ కార్యదర్శి ఎం కిరణ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీ కార్యాలయంలో గ్రామ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వాలంటీర్లు వారి వారి పరిధిలోని పెన్షన్ల పంపిణీ, రెవెన్యూ సేవలను అందించడంతోపాటు ఎప్పటికప్పుడు సమస్యలపై స్థానికులతో చర్చించి తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. గ్రామ ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించి శానిటరీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఇంటి పన్నులు చెల్లింపు విషయంలో ప్రత్యేక దృష్టి వహించి సకాలంలో ఇంటి పన్నులను వసూలు చేసి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం పంచాయతీ సిబ్బంది అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను సిబ్బందికి తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీలు వాలంటీర్లు సిబ్బంది పాల్గొన్నారు.



20 మందికి జగనన్న ఇళ్లపట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు మండంలోని వంకాయలపాడులో 20 మంది లబ్ధిదారులకు జగనన్న ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. గతంలో కోర్టు విదాదంలో ఉన్న స్థలాలకు సంబంధించిన 20 మంది లబ్ధిదారులకు తహశీల్దారు కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బి శ్రీలక్ష్మి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి సభ్యులు షేక్ హాయేషాబుడే, బి శిరోమణి, వైసిపి మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.



నూతలపాడు సమీపంలో తీసిన గుంత

గుంతలు తీశారు.. వదిలేశారు

ప్రజాశక్తి-పర్చూరు

పాతమద్రాసు రోడ్డులో మరమ్మతులు చేసిన రహదారి ఇబ్బందిగా మారింది. నాలుగేళ్ళుగా ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టలేదు. 4 నెలల క్రితం పలు చోట్ల అంచుల్లో 10 మీటర్ల పొడవున 2 మీటర్ల వెడల్పున 2 అడుగుల లోతులో మట్టి తీశారు. అంచులు ఎలా ఉన్నాయో పరిశీలించే పేరుతో గుంతలు పెట్టారు. ఇప్పటి వరకు వాటిని పూడ్చకపోగా గుంతలున్నచోట ప్రమాద హెచ్చరికలుగా పెట్టిన మట్టి సంచులు వర్షాలకు కరిగిపోవటంతో రాత్రి సమయాలలో ప్రమాదాలు జరుగుతున్నాయి. గుంతలు పూడ్చాలని లేదా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు వేడుకుంటున్నారు.

శాస్త్రీయ దృక్పథంతోనే సమాజ ప్రగతి

జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ రంగారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శాస్త్రీయ దృక్పథం కలిగి వున్న సమాజమే త్వరితగతిన అభివద్ధి చెందుతుందని జన విజ్ఞానవేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ యన్.రంగారావు తెలిపారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో జెవివి ఒంగోలు నగర కమిటీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.తిరుపతయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ రంగారావు మాట్లాడుతూ దేశంలో ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతి పేరిట కొందరు తమ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం హేతు విరుద్ధమైన, అశాస్త్రీయ భావజాలాన్ని ప్రజలపై రుద్దుతున్నారన్నారు. ఈ విధమైన చర్యలు దేశ ప్రగతికి ఆటంకమన్నారు. జెవివి జిల్లా సీనియర్ నాయకులు ఎవి.పుల్లారావు మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం, దేశంలో అమలులో వున్న లౌకిక-ప్రజాస్వామిక రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉపాధ్యాయులు, యువకులు విద్యావంతులు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మూఢనమ్మకాలు రూపుమాపేందుకు, మద్యపాన నిషేధం, పర్యావరణ పరిరక్షణ, బాలికా విద్య వంటి వివిధ సామాజిక అంశాలపై గత 35 సంవత్సరాలుగా జెవివి కృషి చేస్తోందన్నారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్ మాట్లాడుతూ దేశ వారసత్వ సంపద అయిన ప్రశ్నించేతత్వాన్ని విద్యార్థులలో పెంపొందించేందుకు, శాస్త్రీయ ఆలోచనా విధానం అలవర్చటానికి పాఠశాల కేంద్రంగా జెవివి పనిచేస్తోందన్నారు. అందులో భాగంగానే చెకుముకి విద్యార్థి మాసపత్రిక, సైన్స్ సంబరాల నిర్వహణ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 2023 జనవరి 21, 22 తేదీలలో కడపలో జరగనున్న రాష్ట్రస్థాయి చెకుముకి సైన్సు సంబరాలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం జెవివి నూతన సంవత్సర డైరీలు ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు డిఎల్ ప్రసాద్, పి.ఉషారాణి, నాయకులు సి.హెచ్.గోపాలకష్ణయ్య, ఎన్.వెంకటేశ్వరరావు, యన్.నాగేశ్వరరావు, సి.హెచ్.లక్ష్మీ నారాయణ, పివి.నారాయణ, జి.ఉమామహేశ్వరి, టివిఆర్ సుబ్బారావు, ఎన్‌టి వెంకటేష్, చెంచు పున్నయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ఎన్నికలే లక్ష్యంగా పనిచేయండి: బూచేపల్లి


ప్రజాశక్తి-చీమకుర్తి

రాబోయే 2024 ఎన్నికలే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బూచేపల్లి కల్యాణ మండపంలో కొత్తగా నియమితులైన సచివాలయ రథసారథులు, వాలంటీర్ల సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశానికి ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకరబాబు అధ్యక్షత వహించారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని పేర్కొన్నారు. ప్రతి పక్షాల విమర్శలను తిప్పికొట్టాలన్నారు. సచివాలయ రథసారథులు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేసి జగన్మోహనరెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో 40 వేల మెజార్టీ సాధించేలా కృషి జరగాలన్నారు. ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో 175 సీట్లు వైసిపి కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతోషంలో ఉన్నారన్నారు. సమిష్టిగా కృషి చేసి.. జగన్మోహనరెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి జె.శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కె.శేఖరరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ చల్లా అంకులు, బి.వెంకటరెడ్డి, ఎన్.మాణిక్యం, వైసిపి నాయకులు పి.గంగయ్య, బాబూరావు, యస్‌దానీ, భీమన వెంకటరావు, ఓబులరెడ్డి, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోండి

టిడిపి గిద్దలూరు ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి



వృద్ధులతో మాట్లాడుతున్న ఉగ్ర, ముత్తుముల

మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పదవిలో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజాసేవ నిర్వహించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో గతంలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి శనివారం కళ్లజోళ్లు పంపిణీ చేశారు. డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా తాను పని చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు శంకరనేత్రాలయం వైద్యులు మంజౌత్ కౌర్, వెంకటేశ్వర్లు, రవికుమార్, ఐటిడిపి కోఆర్డినేటర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మిర్చి పంటకు బీమా వర్తించే విషయంలో

నిబంధనలు సవరించాలి

రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

మిర్చి పంటకు బీమా వర్తించే విషయంలో ప్రస్తుతం ఉన్న నిబంధనలు సవరించాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పలువురు రైతుసంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయాధికారి అబ్దుల్ సత్తార్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని పర్చూరు, ఇంకొల్లు, జె పంగులూరు, కోరిశపాడు మండలాల్లో అధిక విస్తీర్ణంలో మిరప పంట సాగు చేస్తున్నారని, అయితే గత సంవత్సరం మిర్చి పంట వేసిన రైతులకు బీమా వర్తించలేదని చెప్పారు. బీమా వర్తించకపోవడానికి కారణం వర్షాధారం, నీటి కింద సాగు అనే రెండు పద్ధతులు పెట్టారని, గత సంవత్సరం నీటి కింద సాగు చేసిన వారికి భీమా వర్తించిందని పేర్కొన్నారు. వర్షాధారం అన్న దానికి బీమా రాలేదని, గత సంవత్సరం మిర్చి రైతులు బాగా నష్టపోయారని తెలిపారు. ఈ సంవత్సరం బాపట్ల జిల్లాలో వర్షాధారం కింద సాగు చేసిన రైతులకు మిర్చి పంటకు మాత్రమే బీమా వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారన్నారు. జిల్లాలో మొత్తం ఇరిగేటెడ్ భూములని, ఇక్కడ మిరప అనేది నీరు లేకుండా సాగు చేయరని, ఈ విధానం వల్ల ఎక్కువమందికి బీమా వర్తించదని పేర్కొన్నారు. ఇప్పటికే మిర్చి రైతులు అప్పులలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఈ నేపథ్యంలో వర్షాధారం, నీటి కింద సాగు అనే పద్ధతులు లేకుండా మిర్చి పంట సాగు చేసిన రైతులందరికీ బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సంవత్సరం కొన్ని ప్రాంతాల్లో మిర్చి పంటను అధిక వర్షాలు, తామర, బొబ్బర తెగుళ్ల కారణంగా తీసేసి.. వేరే పైర్లు వేశారు. రైతులు నష్టపోతున్నందుకు వారిని ఆదుకునే చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి తల్లపనేని రామారావు, కౌలు రైతు సంఘం జిల్లా సభ్యులు ఆర్.వినోద్‌బాబు, పి.రామాంజనేయులు, టి.సుధాకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: బుర్రా

ప్రజాశక్తి-వెలిగండ్ల

గ్రామ కన్వీనర్లుగా నియమితులైన వారు వాలంటీర్లను సమన్వయం చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసు కెళ్లాలని కనిగిరి ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్ తెలిపారు. గ్రామ కన్వీనర్లతో ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్ల పరిధిలోని ప్రతి వాలంటీర్‌కు ఇద్దరు చొప్పున గృహసారథులను త్వరలో నియమించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆరెకటిక చైర్మన్ దాదాలక్ష్మీ కుమారి, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పెరుగు మురళీకష్ణ, ఎంపిడిఒ తాతపూడి సుకుమార్, ఎంపిపి రామనమహాలక్ష్మి, వైస్ ఎంపిపిలు తాతపూడి మేరీపుష్ప, భారతి, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచి తాటిపూడి సురేష్‌బాబు, మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, సింగల్‌విండో మాజీ అధ్యక్షుడు పొల్లా సుబ్రహ్మణ్యం, వైసిపి మండల కన్వీనర్ వెంకటరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు ఎలిక రమణయ్య, నాయకులు నాగూర్‌యాదవ్, వెంకటరామయ్య, కో ఆప్షన్ సభ్యుడు హమీద్, వాలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిపిఒ నారాయణరెడ్డి

ఆలూరు కార్యదర్శిపై డిపిఒ ఆగ్రహం

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలం, ఆలూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్‌పై డిపిఒ నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఎస్‌డబ్ల్యూపిసిని శనివారం సందర్శించారు. చెత్త నుండి సంపద తయారుచేసే కేంద్రంపై కప్పు లేని షెడ్‌ను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో షెడ్ పైకప్పు ఏర్పాటు చేసి మూడు వారాల లోపు పూర్తిస్థాయి పనులు నిర్వహించే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో కొత్త పట్టణం మండల విస్తరణాధికారి బాల చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి ఏవి సురేష్ బాబు, గ్రామ నాయకులు శైలేష్ బాబు, క్లాప్ మిత్రాలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సంక్రాంతి నాటికి

'వెలుగొండ' తుది రెవెన్యూ అవార్డు జాబితా

అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వెలుగొండ ప్రాజెక్టుకు సంబంధించిన తుది రెవెన్యూ అవార్డు జాబితాను సంక్రాంతి నాటికి సిద్ధం చేయాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ అంశాలపై శనివారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టుకు సంబంధించిన విచారణ, క్లైయిమ్‌ల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పెండింగ్ కేసులు ఉన్న గ్రామాలలో సచివాలయాలలో నోటీసులు, మైకులలో ప్రచారం, డప్పు చాటింపు వేసి గ్రామ సభలు నిర్వహించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తహాశీల్దారు, డిప్యూటీ తహాశీల్దార్లకు వీటికి సంబంధించిన బాధ్యతలు అప్పగించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కి సూచించారు. బెంగళూరు కడప-విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్వాసితులకు పరిహారం నిర్ణయించడానికి ఆయా స్థలాలలో ఉన్న నిర్మాణాల విలువ మదింపు విషయంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. 167(బి), 565 జాతీయ రహదారులు, గుంటూరు-గుంతకల్లు రైల్వే లైను కోసం భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం ప్రక్రియలో వేగం పెంచాలని తెలిపారు. సమావేశంలో జెసి అభిషిక్త్ కిషోర్, డిఆర్‌ఒ బి. చినఓబులేసు, మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతు మాధవన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సరళా వందనం, గ్లోరియా, ఉమాదేవి, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు. కనిగిరి ఆర్డీవో సందీప్‌కుమార్, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, ఆయా మండలాల తహశీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమీక్షలో పాల్గొన్న జేసీ, కలెక్టర్